అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 30 మార్చి 2025
పేజీలు : 04

# ట్రంపు విధానాలకు లొంగుబాటు ధోరణిలో వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వం

**- అమెరికా చర్యలతో రాబోయే రోజుల్లో భారత్ కు కష్టాలు - సిపిఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.అరుణ్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.అరుణ్‌కుమార్

**అనంతపురం, మార్చి 29, (ప్రభాతవార్త బ్యూరో)**

అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి విధ్వంసకర విధానాలను అవలంబిస్తున్నారని, భారతదేశంపై అనేకనిబంధనలు పెడుతుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం లొంగుబాటు ధోరణిలో వ్యవహరిస్తోందని సిపిఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. ట్రంప్ చర్యల వల్ల రాబోయే రోజుల్లో భారతదేశానికి అనేక సమస్యలు రానున్నాయని ఆయనవెల్లడించారు. అనంతపురం నగరంలోని స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలోని డిపిసి భవనంలో ట్రంప్ విధానాలు భారతదేశంపై ప్రభావం అన్న అంశంపై సిపిఎం జిల్లాకమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సదస్సు జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి ఒ.నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో అరుణ్ కుమార్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. అమెరికా విస్తరణవాదాన్ని కొనసాగింస్తోందని విమర్శించారు. పనామా, గ్రీన్‌ల్యాండ్, కెనాడా వంటి దేశాలను ఆక్రమించుకునే పద్ధతులను అనుసరిస్తోందని తెలిపారు. ట్రంప్ అధ్యక్షుడైనప్పటి నుంచి రోజుకోక వివాదాస్పదమైన నిర్ణయాన్ని తీసుకొస్తున్నారని దుయ్యబట్టారు. ఒకవైపు శాంతిని నెలకొల్పుతానంటు ఇజ్రాయిల్ దాడులను తాత్కాలికంగా నిలిపివేయడం, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపినట్టుగా చూపిస్తోందన్నారు. ఇదంతా శక్తివంతమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న చైనాను నిలువరించే క్రమంలోనే చేపడుతోందని పేర్కొన్నారు. ఇంకో దెబ్బతిన్న తన ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుచుకునే క్రమంలో అనేక దేశాలపై ఆంక్షలను విధిస్తోందన్నారు. ఇండియా, చైనా, కెనాడా, మెక్సికో దేశాలపై ఆంక్షలు విధించేందుకు సిద్ధపడిరదన్నారు. ఇండియా టారీఫ్ కింగ్ పేరుతో భారతదేశంపైనా ట్రంప్ ఒత్తిడి పెంచుతున్నాడని ఆయన తెలిపారు. ఈ ఒత్తిడి ఫలితంగా భారత ప్రభుత్వం అమెరికాకు తలోగ్గిందని ఆయన చెప్పారు. గూగుల్ ట్యాక్సు ఆరు శాతం మినహాయించిందన్నారు. మోటర్ సైకిల్, విస్కీలపైనా పన్ను తగ్గింపు మినహాయింపులకు భారత ప్రభుత్వం సిద్ధమైందని వివరించారు. పన్ను మినహాయింపులను పరిశీలించేందుకు అమెరికా బృందం భారత్ దేశంలో పర్యటిస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం అమెరికాకు పూర్తిగా లొంగుబాటు పద్దతులను అనుసరిస్తోందని విమర్శించారు. అక్రమ వలసదారులంటూ భారత విద్యార్థులకు బేడీలు వేసి అనాగరికంగా వెనక్కు పంపుతున్నా భారత ప్రభుత్వం మౌనంగా ఉందని దుయ్యబట్టారు. కెనాడా, మెక్సికో, గ్రీన్‌ల్యాండ్ దేశాలు అమెరికా విధానాలను ఎదుర్కొనేందుకు సిద్ధపడుతున్నాయన్నరు. కాని భారత ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా అమెరికాకు లొంగుబాటు పద్దతులను అనుసరిస్తోందన్నారు. దీని వలన రాబోయే రోజుల్లో భారత దేశానికి తీరని నష్టం జరుగుతుందని తెలిపారు. అందుకే అమెరికాకు లొంగుబాటు పద్దతులకు వ్యతిరేకంగా దేశంలో ఉద్యమం చేపట్టాల్సిన అవసరముందని చెప్పారు. ఈ విధానాలపై రాబోయే అఖిల భారత మహాసభల్లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్, సినియర్ నాయకులు జి.ఓబుళు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, సిపిఎం సీనియర్ నాయకులు ఓబులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల రంగయ్య, ఎస్.నాగేంద్ర కుమార్, వి.సావిత్రి, వి.రామిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ వి నాయుడు, నాగమణి, పరమేష్, ముత్తుజా, డాక్టర్ ఫఓగేయానంద్, ఎస్ . ఎం.బాషా, గోవిందరాజులు, బోస్, రాజ్ మోహన్, గోపాల్, బుల్లే రాజు, చంద్రిక, అశ్వని, తదితరులు పాల్గొన్నారు.










# పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజునే ఛాలెంజ్ చేస్తున్నాను..

**- మేం తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా.. - మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్ - రాప్తాడులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - కార్యకర్తల కష్టంతోనే పార్టీ విజయం.. మాకు ఈ స్థానం దక్కిందన్న సునీత - పెద్ద సైకో దృష్టిలో పడటానికి చిన్న సైకో పాట్లన్నీ.. ఎమ్మెల్యే సునీత**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు, మార్చి 29 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజే ఛాలెంజ్ చేస్తున్నాను..అనంతపురం రూరల్ సమీపంలోని పాపంపేట స్థలం విషయంలో మా తప్పు ఉన్నట్టు నిరూపిస్తే.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్ విసిరారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తల సమక్షంలో దివంగత నందమూరి తారక రామారావు, దివంగత నేత పరిటాల రవీంద్రల చిత్ర పటాలకు నివాళి అర్పించి, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆరోజు ఎన్టీఆర్ పిలుపుతోనే పరిటాలరవి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. పరిటాలరవి మరణం తర్వాత కూడా మా కుటుంబానికి అన్నివేళలా అండగా ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని గుర్తు చేశారు. ప్రాణం ఉన్నంతవరకు ఎన్టీఆర్, నారా కుటుంబాలను మర్చిపోమని ఆమె స్పష్టం చేశారు. పార్టీ ఏదైతే ఆశయం కోసం ప్రారంభించారో.. ఎన్టీఆర్ మరణం తర్వాత కూడా ఆ ఆశయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. పార్టీ పని అయిపోయిందని మిగతా 4 లో...




























# 50-శాతం వడ్డీ మాఫీతో పన్ను చెల్లించేందుకు రేపే ఆఖరు

**-సర్వరు మొరాయిస్తోంది..నేడే చెల్లించడానికి ప్రయత్నించండి... -వారం రోజులుగా సర్వరు సమస్య.. మరో 15రోజులు గడువు కోరుతున్న ప్రజలు**




**అనంతపురం మార్చి29 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలికంగా గృహ, వ్యాపార సముదాయ పన్నుల బకాయిదారులకు 50శాతం వడ్డీ మాఫీ చేస్తూ వెసులుబాటు కల్పించిన గడువు సోమవారం అర్ధరాత్రితో ముగుస్తోంది. అయితే గత వారం రోజులుగా సర్వరు (సాంకేతిక) సమస్య అపుడపుడు తలెత్తుతుండడంతో గంటల తరబడి కౌంటర్ల వద్ద ప్రజలు వేచి వున్నారు. ఈ తరుణంలో ఆదివారం, సోమవారం (రెండు రోజులు) పండుగల సెలవులు, ఉగాది, రంజాన్ పండుగ దినాలు వచ్చాయి. ఈ సెలవు రోజుల్లో సైతం నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన కౌంటర్లతో పాటు సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు సైతం ఉదయం 8గంటల నుంచి మిగతా 3 లో...









## టిడిపి చరిత్ర చెరపలేనిది

**హిందూపురం టౌన్ మార్చి 29 ప్రభాతవార్త**


జెండా ఆవిష్కరిస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్

దేశ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ చరిత్ర ఎవరు చెరపలేనిదని టిడిపి జిల్లా అధ్యక్షుడు, కొల్లకుంట అంజనప్ప, హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ లు అన్నారు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం తెలుగు దేశం పార్టీ నాయకులు పార్టీ జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

విగ్రహం వద్ద నివాళి అర్పించారు ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు, కొల్లకుంట అంజనప్ప, హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్‌లు మాట్లాడుతూ పార్టీపెట్టిన తొమ్మిదినెలల్లోనే అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు పేదల సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో మార్చి 29, 1982న హైదరాబాద్‌లో పార్టీని ప్రకటించారు. ఇప్పటికి నలభై మూడేళ్లు నిండాయి కానీ ఎన్టీఆర్ ఆనాడు ఎగరేసినజెండా ఇప్పటికీ సగర్వంగా ఎగురుతూనేఉంది. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుని నిలబడింది అని అన్నారు తెలుగుదేశం పార్టీ అంటే పేదలకు ఓ భరోసా నాడు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ఇప్పటికీ కొనసాగుతుందంటే టీడీపీ ముద్ర ఏ స్థాయిలో ఉందో చెప్పాల్సిన పని లేదు అని అన్నారు తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ పేట ఆలయంలో ప్రత్యేక పూజలు

**హిందూపురం టౌన్ మార్చి 29 ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు మొదట స్వామివారికి వివిధ అభిషేకాలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు అనంతరం అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆలయంలో ప్రాకార ఉత్సవం నిర్వహించారు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో పురాతన మండపాన్ని మరమ్మతులు చేసి బంగారు వర్ణం గల పూర్తి చేయించడంతో మండపంలో భక్తులకు స్వామివారు ప్రత్యేక అలంకార దర్శనం ఇచ్చారు ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## అనారోగ్యంతో టిడిపి కార్యకర్త మృతి

**బ్రహ్మసముద్రం మార్చ్ 29 ప్రభాతవార్త**


భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న టిడిపి కార్యకర్తలు

మండల కేంద్రంలో టీడీపీ కార్యకర్త నీరుగంటి గంగన్న అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు టీడీపీ మండల నాయకులు పాలబండ్ల సురేంద్ర, నాగి రెడ్డి పల్లి సర్పంచ్ కే సందీప్ కుమార్, టీడీపీ నాయకులు గొంచి గారి శివారెడ్డి. గంగన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బ్రహ్మసముద్రం హై స్కూల్ కమిటీ చైర్మన్ బి అల్లబకష్,బూత్ లెవెల్ ఏజెంట్ ఎం అనిల్ కుమార్, సి శివప్ప, దాసరి శ్రీను, నీరుగంటి పల్లక్కి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## క్లాప్ మిత్రులకు దుస్తులు వంట సామాగ్రి వితరణ చేసిన సర్పంచ్ మల్లెల వనిత

**బ్రహ్మసముద్ర.మార్చ్ 29. ప్రభాతవార్త**


క్లాప్ మిత్రులకు వంట సామాగ్రి దుస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని సంతే కొండాపురం గ్రామ పరిధిలోని పనిచేస్తూ న్న క్లాప్ మిత్రులకు నూతన ఉగాది పర్వదినం పురస్కరించుకొని సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున వారికి 20 వేల రూపాయల విలువ గల నూతన దుస్తులు,వంట సామాగ్రి అందచేశారు.

## పౌర హక్కుల పై అవగాహన


మాట్లాడుతున్న తహశీల్దార్ బాలకిషన్

**కంబదూరు, మార్చి 29, ప్రభాతవార్త**

మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో శనివారం మండల తహశీల్దార్ బాలకిషన్ ఆధ్వర్యంలో పౌర హక్కుల పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర హక్కుల పై సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కులవివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎస్సీ ,ఎస్టీలపై కుల వివక్షత చూపించడం, వారిని కులం పేరుతో దూషించడం సరికాదని తెలియజేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగిన చట్టపరమైన చర్యలుంటాయన్నారు. కావున గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు, వసతి గృహ సంక్షేమ అధికారి నాగరాజు, వీఆర్వోలు సంజీవరెడ్డి, సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా ఉగాది.. రంజాన్

### జిల్లా ప్రజలకు ఎస్.పి.రత్న సూచన


ఈద్గా ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పి రత్న

**హిందూపురం మార్చి 29 ప్రభాతవార్త**

మతసామరస్యానికి శ్రీ సత్య సాయి జిల్లా ప్రతీక అని అందుకే ఉగాది, రంజాన్ పండుగలను ప్రశాంతవాతావరణంలో భక్తిభావంతో జరుపుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీమతి రత్న సూచించారు. శనివారం ఎస్పీ జిల్లాలోని హిందూ ముస్లిం సోదర, సోదరీమణులకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తొలుత పెనుకొండలోని డిఎస్పీ కార్యాలయంలో స్థానిక అధికారులకు పలు సూచనలు చేసిన అనంతరం హిందూపురం వచ్చారు. వన్ టౌన్ సర్కిల్ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో ఎస్పీ సమావేశం నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా పలు సూచనలు చేశారు. శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతికి ఐక్యమత్యానికి చిహ్నంగా ఎస్పీ, డి.ఎస్.పి ముస్లింపెద్దలతో కలిసి శాంతిపావురాలను ఎగరవేశారు. అనంతరం ప్రార్థన మందిరాలను సందర్శించారు. రంజాన్ పండుగ రోజు ఈద్గా ప్రార్థన మందిరాల వద్ద బందోబస్తు ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో ముఖ్యంగా పెనుగొండ, హిందూపురం, కదిరి, ధర్మవరం ప్రాంతాలలో అప్రమత్తంగా ఉంటూ ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ ఆదేశించారు. ఎవరెవరి పండుగ వారి సంప్రదాయాలకు అనుగుణంగా వారు స్వేచ్ఛగా ఈ వేడుకలు జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఎస్పీ వెంట పెనుకొండ, హిందూపురం డిఎస్పీలు వెంకటేశ్వర్లు, కెవి మహేష్, సీఐ జనార్ధన్, సిబ్బంది, మత పెద్దలు పాల్గొన్నారు.

## వైభవంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


తెలుగుదేశం పార్టీ జెండా ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న ధర్మతేజ

**కళ్యాణదుర్గం రూరల్ మార్చ్ 29 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు దేవినేని ధర్మ తేజ,మోరేపల్లి మల్లికార్జున శనివారం రోజున బోరంపల్లి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్తులతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు మారెప్ప మాట్లాడుతూ బోరంపల్లి గ్రామ చరిత్రలో మొదటిసారి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేసారు అని తొలిసారి శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు నాయకత్వంలో మా గ్రామంలో దిన దినాభివృద్ధి చెందుతోందని హర్షం వ్యక్తం చేసారు. గ్రామ నాయకులు కార్యకర్తలు. పార్టీ జెండా ఇన్నేళ్ళ తర్వాత బోరంపల్లి గ్రామంలో చూశామని సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం సీనియర్ నాయకులను సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు డీకే రామాంజినేయులు, పాపంపల్లి రామాంజినేయులు బోరంపల్లి ఆంజనేయులు గ్రామ టిడిపి నాయకులు బోయ మారెప్ప,రంగారెడ్డి, మల్లికార్జున, శర్మస్, వెంకటేష్, ఆదినారాయణ రెడ్డి రామాంజినేయులు, మల్లయ్య, గోపాల్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి మండలంలో తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**లేపాక్షి, మార్చి 29 ప్రభాతవార్త**



వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

మండల కేంద్రమైన లేపాక్షితో పాటు అన్ని పంచాయతీ గ్రామాల్లో శనివారం తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. మండల కేంద్రమైన లేపాక్షిలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్‌కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే గ్రామీణాభివృద్ధి జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా వుంటే మరోసారి రాష్ట్రంలో అధికారం మనదేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, వీరశేఖర్, రమేష్, డైరీ శ్రీరామప్ప తదితరులు పాల్గొన్నారు. కంచిసముద్రం గ్రామంలో జరిగిన టిడిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌గౌడ్, నాగలింగారెడ్డి, బయన్నపల్లి రవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిరివరంలో క్రిష్టప్ప, సాలెహలతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. మానేపల్లిలో పాపిరెడ్డి, నారాయణ, పులమతిలో మారుతిప్రసాద్, అశ్వర్థనారాయణ, చోళసముద్రంలో ప్రభాకర్ రెడ్డి, జయచంద్ర, వెంకటేశులు, కల్లూరులో రామాంజనమ్మ, నరసింహులు, నరసింహమూర్తి, కొండూరులో సర్పంచ్ సిద్ధార్థ, శ్రీరామప్ప, అశ్వర్థప్ప, కోడిపల్లిలో గంగాధర్, జయ కృష్ణారెడ్డి, నాగరాజు, హరి, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి ఎంపిపి ఉప ఎన్నికలకు నిష్పక్షపాతంగా భద్రత చర్యలు

**రామగిరి, మార్చి 29 ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నిరాధార ఆరోపణలు చేయడం సరికాదు. రామగిరి ఎంపిపి ఉప ఎన్నిక సందర్భంగా 27, 28 తేదీలో నిష్పక్షపాతంగా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టామని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆరోపణలు అవాస్తవమన్నారు. నలుగురు డిఎస్పీలు, 15 మంది సిఐలు, 20మంది ఎస్ఐలు, ఎస్‌బి ఇంటెలిజెన్స్ అధికారులు మొత్తం 500 మంది పోలీసుసిబ్బంది ఈభద్రతచర్యలు చేపట్టారన్నారు. మీ ఎంపిటిసిలను ఉద్దేశ్యపూర్వకంగా ఆలస్యంగాతెచ్చారని అందుకు సంబంధించిన ఆధారాలతో సహా విడుదలచేశారు. అదేవిధంగా వాయిదా పడటానికి కారణాలు రాజకీయ ప్రయోజనాల కోసం వేసుకున్న పథకంగా ఆయన పేర్కొన్నారు. ఎంపిటిసి సభ్యులను సముద్రంఒడ్డుకు తీసుకెళ్లి సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కోర్టు,మీడియాను తప్పుదోవ పట్టించడమే ప్రతిబింబిస్తున్నాయన్నారు. ప్రజలలో అవసరమైన భయాందోళనను సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కల్గించారన్నారు. పెనుకొండ తహాశీల్దార్ కార్యాలయం వద్దకు కూడా ప్రమాదకర ప్రవర్తన, బూతులు తిడుతూ మాట్లాడటం హేయమైన చర్య అన్నారు. ఇద్దరు ఎంపిటిసిలపై మిస్సింగ్ కేసులు ఉన్నప్పటికీ ఆయన పోలీసులపై అనవసరంగా ఆరోపణలు చేయడం పద్ధతి కాదన్నారు. ఎంపిపి ఎన్నికలపై సమగ్ర అవగాహన కలిగి ఉండి పని చేయాల్సి ఉందన్నారు.

## తెలుగు సంవత్సరాది ఉగాది అందరికీ శుభాలు చేకూర్చాలి

### -ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త**


ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

తెలుగు సంవత్సరాది విశ్వావసునామ ఉగాది పండుగ ప్రజలందరికీ శుభాలు చేకూరా ్చలని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు మాత్రమే జరుపుకునే అచ్చమైన తెలుగు పండుగ ఉగాది అని రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు వాకిలన్నీ పండుగ శోభతో కళకళలాడుతూ తెలుగుదనం ఉట్టిపడేలా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉగాది అందరి జీవితాల్లో సుఖశాంతులు నింపి ఆయురారోగ్యాలను ప్రసాధించి సకాలంలో వర్షాలు కురిపించి పాడి పంటలు సంవృద్ధిగా ఉండేలా కలిసి రావాలన్నారు. ప్రతి ఒక ్కరికీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### -వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు, మార్చి 29 ప్రభాతవార్త**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నియోజకవర్గం వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద పార్టీ శ్రేణుల మధ్య ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కూడు, గూడు, గుడ్డ అన్న నినాదంతో నందమూరి తారకరామారావు పార్టీని స్థాపించడం జరిగిందని గుర్తు చేశారు. ఆయన తదనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్‌టిఆర్ ఆశయ సాధనే ధ్యేయంగా పేదవారి అభ్యున్నతే అజెండాగా పనిచేస్తున్నారన్నారు. పార్టీ అన్నివేళలా పేదలకు అండగా వుంటుందని, కష్టపడిన వారికి పార్టీలో ఖచ్చితంగా ప్రాధాన్యత వుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకుముందు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, గుమ్మనూరు వెంకటేష్, కౌన్సిలర్ ఉడుదాల ప్రభాకర్, నందీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కొండలు తవ్వారు....ఎలుకలు పట్టారు

**గుత్తి, మార్చి 29 ప్రభాతవార్త**


విచారిస్తున్న అధికారులు

గుత్తి మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం మేరకు చేపట్టిన పనుల్లో శనివారం జిల్లా స్థాయిలో అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కొండలు తవ్వి ఎలుకలు పట్టారు అన్న చందంగా విచారణ జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపుగా 11 కోట్ల రూపాయలతో పనులు నిర్వహించారు. ఈ వ్యవహారంపై ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీంభాషా ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది 1.17లక్షల రూపాయలమేర అవినీతికి పాల్పడినట్లుగా నిర్ధారించారు. అదేవిధంగా 50వేల రూపాయలమేర అపరాధ రుసుమును విధించారు. ఈ కార్యక్రమంలో అదనపు పిడి సుధీర్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, పర్వీష్, ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, ఏపిఓ మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు


ఓబుళాపురంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న తెలుగు తమ్ముళ్లు

**డి.హిరేహాళ్, మార్చి 29 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరాభవ దినోత్సవం వేడుకలను ఊరూరా ఘనంగా నిర్వహించారు. శనివారం తెదేపా ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని డి.హిరేహాళ్ మండల పరిధిలోని పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలుగు తమ్ముళ్లు పార్టీ జెండాను ఎగరవేసి దివంగత ముఖ్యమంత్రి తెదేపా వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పేదల కోసమే పార్టీనీ ఏర్పాటు చేశారని పేదల ఆశయాలు ఏన్నో నెరవేర్చారని తమ్ముళ్లు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ నేపథ్యంలో పండల కేంద్రంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు ఆధ్వర్యంలో పార్టీ జండా ఎగరవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో తెలుగు తమ్ముళ్లు తెదేపా జెండాను ఎగరవేసి తెలుగువారి ఆత్మగౌరవాన్ని తెలుగు ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలకు చాటాచెప్పిన ఘనత తమ దివంగనేతకే దక్కిందని వారు గుర్తు చేసుకున్నారు. మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో ఎంపీటీసీ మొండి మల్లికార్జున ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు పార్టీ జెండాను ఆవిష్కరించి ఇది నిరుపేదల జెండాని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్బగా మండల పరిధిలోని కాదలూరులో మండల బూత్ కన్వీనర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేసి రామారావు పేదలకు చేసిన సేవలను కొనియాడారు. మురుడిలో ఎంపీటీసీ గంగాధర ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేసి దివంగతనేత ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. కళ్యం గ్రామంలో తెదేపా నాకుడు తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నాయకులు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం మహా నాయకుడు నందమూరి తారక రామారావు గొప్ప సంకల్పంతో తెదేపా ఊపిరి పోసుకొని తెలుగు ప్రజలు నాడిగా మారిందన్నారు. చంద్రబాబు సారథ్యంలో ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ 42 సంవత్సరాలు పూర్తి చేసుకుని 43వ ఆవిర్బావం సందర్భంగా ఓబుళాపురం గ్రామంలో ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి జెండా ఎగరవేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కష్టనష్టాల్లో అండగా నిలిచిన కార్యకర్తలు, నాయకులు అభిమానులకు 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో ఓబుళాపురం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మల్లికేతి తాయప్ప, మాజీ డీలర్ బెళగల బసవరాజ్ హెద్దారి మహేష్, కందారు తిప్పేస్వామి, కొడాలి వన్నూరుస్వామి, డార్లింగ్ బసవరాజ్, శివప్ప, బెణకల్ తిప్పేస్వామి, నీలకంఠ గౌడ, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## మానవ సంబంధాలు మెరుగుపడాలి

### - ఆడబిడ్డలను శక్తివంతులుగా తయారు చేయాలి
### - బాల్యవివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు
### - అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ


న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

**లేపాక్షి, మార్చి 29 ప్రభాతవార్త**

రోజురోజుకు కనుమరుగవుతున్న మానవ సంబంధాలు ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగుపడాల్సిన అవసరం వుందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. దిగజారిపోతున్న మానవ సంబంధాల కారణంగా అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం లేపాక్షి మండలంలోని కుర్లపల్లి, శిరివరం గ్రామాల్లో ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ ఆడపిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే విధంగా ఆడపిల్లల పట్ల మగ పిల్లలు ఎలా వ్యవహరించాలి అన్న అంశాలను కూడా తల్లిదండ్రులు తెలియచేయాల్సిన అవసరం వుందని తెలిపారు. ఆడపిల్లలకు మంచి, చెడు స్పర్శలపై ప్రత్యేక అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా తల్లులపైనే వుంటుందన్నారు. మన పరిసరాల్లో నమ్మకంగా వుంటున్న వ్యక్తులే అధికంగా ఆడపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో కంటే ప్రస్తుతం ఫోక్సో చట్టం కింద తీవ్రమైన శిక్షలు అమలులో వున్నాయని తెలిపారు. లైంగిక వేధింపులకు పాల్పడితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకునేందుకు కృషి చేయాలన్నారు. సమస్య ఉత్పన్నమైన తరువాత పోలీస్‌స్టేషన్లు, న్యాయస్థానాల చుట్టూ తిరిగి ఇబ్బంది పడటం కంటే సమస్య రాకుండానే జాగ్రత్త పడాల్సిన అవసరం వుందన్నారు. 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలా ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు వుంటాయన్నారు. పరిసర ప్రాంతాల్లో ఇలాంటి బాల్యవివాహాలు జరుగుతుంటే చూసి చూడనట్లు వుండకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహాలు చేయడం వల్ల అనారోగ్యకరమైన సమాజం ఏర్పాటవుతుందని న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. చట్టాల పట్ల అవగాహన పెంచుకోవడంతో పాటు తరచూ గ్రామాల్లో సభలు, సమావేశాలు జరిగిన సందర్భాల్లో అమలవుతున్న చట్టాలపై చర్చించాల్సిన అవసరం వుందన్నారు. మానవ సంబంధాలు మెరుగు పడడం వల్ల నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని న్యాయమూర్తి శైలజ అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా సిరివరం శ్రీకోదండరామాలయంలో న్యాయమూర్తి తదితరులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహ మూర్తి, సహాయ ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ నరేంద్ర, న్యాయవాదులు మురళి, రవిచంద్ర, ఈశ్వరప్ప, లోక్ అదాలత్ సిబ్బంది శారదలతో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం

**ధర్మవరం రూరల్ మార్చి 29 ప్రభాతవార్త**


పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన పరిటాల శ్రీరామ్

పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజక వర్గ ఇంచార్జ్ పరిటాలశ్రీరామ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. తొలిత ఎన్టీఆర్ సర్కిల్లో నందు గల నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ పార్టీ కార్యాలయం నందు జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్ పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు తర్వాతి పరిస్థితులను పూర్తిగా విశ్లేషిస్తూ ప్రతి పేదోడికి కూడు, గుడ్డ, గూడు నినాదంతో తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత సామాన్యులకు సైతం రాజకీయ అవకాశం కల్పించి ప్రజా చైతన్యానికి పెద్దపీట వేసిన ఘనత నందమూరి తారక రామారావు అని ఆయన గుర్తుకు చేశారు. ఇకమున్ముందు నిత్యం ప్రజలతో మమేకమై కార్యకర్తలే పార్టీపరంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు, ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళుతూ విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమంలో ముందుకు తీసుకు వెళుతున్న నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత ముందుకు వెళ్తుందని పరిటాల శ్రీరామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పరిచే సుధాకర్, కమతం కాటమయ్య, చింతపులుసు పెద్దన్న,సనత్ కుమార్, జంగం నరసింహులు, జైలర్ వెంకటేశులు, బొట్టు కిష్ట, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలసముద్రంలో టిడిపి జెండా ఎగురవేసిన తెలుగు తమ్ముళ్లు


జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు

**గోరంట్ల, మార్చి 29 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామంలో శనివారం దివంగత నేత ఎన్‌టి రామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పాలసముద్రం గ్రామపంచాయితీలో తెలుగుదేశంపార్టీ జెండాను నాయకులు ఎగురవేశారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర వాల్మీకి సాధికారిక మెంబర్ చంద్ర, క్లస్టర్ ఇన్‌చార్జ మనోహర్, పంచాయితీ కన్వీనర్ జయచంద్రరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు మూర్తి, గంగాధర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొలిమి సుబహన్, సంజీవప్ప, రామలింగారెడ్డి, అశ్వర్థనారాయణ, సన్నీ, భజంత్రి రామంజి, ఇర్షాద్ (డీలర్), యువనాయకులు బాబా, వెట్టి మల్లి, శంకర్, సుధాకర్, చైతన్య, అశోక్ గంటన్నగారి, లక్ష్మినారాయణ, నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, వెంకటేష్, రాగిమాకులపల్లి బాలు, నాగరాజు, వెంకటేష్ కాటేపల్లి, ఓబులేసు, పెనుకొండగోపి,కొట్టూరు లక్ష్మినారాయణప్ప,అక్లనాయక్, జగదీష్, రామరాజు, వడిగేపల్లి పంచాయితీనాయకులు హరీష్‌రెడ్డి, సుబ్రమణ్యం, వెంకటేష్, తదితరులు పాల్గొని ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జై తెలుగుదేశం అంటూ నినాదాలతో హోరెత్తించారు.

# సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఉగాది, రంజాన్ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 29 ప్రభాతవార్త

సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఉగాది రంజాన్ సంబరాలు స్థానిక 3వ రోడ్డులో ఉన్నా సాయి విజ్ఞాన్ పాఠశాల నందు ఉగాది, రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, ప్రిన్సిపాల్ జి.లావణ్య రామ్ ముందుగా అందరికి ఉగాది, రంజాన్ శుభకాంక్షలు తెలిపారు. వసంతంలో వచ్చే తొలి మాసం చైత్రం. బ్రహ్మ సృష్టి ఆరంభించినది ఈ చైత్ర శుద్ధ పాడ్యమినాడే అంటోంది బ్రహ్మపురాణం అదేయుగాది అన్నీ తొలిగా వచ్చే ఆ రోజే తెలుగువారి తొలిపండగ...ఉగాది! విద్యార్థులు, ఉపాధ్యాయులు బృందం అందరు కలిసి ఉగాది పచ్చడిని చేసి, షడ్రుచులు మానవ జీవితానికి ప్రతీకగా చెబుతూ సాంప్రదాయ దుస్తులు ధరించి జ్యోతిషశాస్త్రం యొక్క ప్రాముఖ్యతను అందరు తెలుసుకోవడం జరిగింది. అలాగే ముస్లింలు జరుపుకునే పవిత్రమైన పండుగ రంజాన్. దీన్ని ఖ ఈద్ అని ఈద్‌ఉల్ ఫితర్ అని కూడా అంటారని తెలిపారు. రంజాన్ నెల చివరిరోజు చంద్రదర్శనంతో షవ్వాల్ నెల మొదలవుతుందని ఆ మరునాడు పెద్ద యెత్తున పండుగ జరుపు కుంటారని చెప్పారు. అలాగే పాఠశాలలో విద్యార్థులందరూ ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. పాఠశాలలో కుల, మతాలకు అతీతంగా సోదర భావంతో కలిసి ఐక్య మత్యంగా ఉంటారని చెప్పడం జరిగింది. చివరగా మరొకసారి ఉగాదిఈద్ శుభాకాంక్షలు తెలిపి ఈ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది .




ఉగాది, రంజాన్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

## గుమ్మేపల్లిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శింగనమల, మార్చి 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ ఎడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా తెలుగుదే శం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణ మూర్తి గ్రామ సర్పంచు దేగల లలితమ్మ ఆధ్వర్యంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ అని, ప్రజల గుండెల్లో స్థిరంగా తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దండు విజయ్ కుమార్, దేగల శ్రీనివాసులు, కె.పెద్దన్న, బాలరెడ్డి, మల్లికార్జున, ఎరిస్వామి, ఓబుళపతి, లక్ష్మయ్య, వడ్డే రామాంజి నేయులు, సి.రామ్మూర్తి, ఓబుళపతి, శివయ్య, రామాంజినేయులు, బెస్త రంగయ్య, శ్రీనివాస ఆచారి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



టిడిపి జెండాను ఆవిష్కరిస్తున్న దేగల

## ఆశావర్కర్‌కు ఆర్థిక సాయం

శింగనమల, మార్చి 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోవిందరాయునిపేట గ్రామ సమీపంలో నెలరోజుల క్రితం ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందికి పడి గాయపడిన శింగన మల గ్రామానికి చెందిన ఆశా వర్కర్ పద్మావతికి శనివారం తరిమెల పిహెచ్‌సి తరుపున 80వేలు డాక్టర్ శంకర్ నాయక్, వైద్య సిబ్బంది దివ్య, శైలజా, తిరుపాలమ్మలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం శింగనమల బెస్త సంఘం తరుపున రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్‌నా యక్ మాట్లాడుతూ.. ఆశావర్కర్ పద్మావతిత చికిత్స అనంతరం ఇంటికి రావడంతో ఆమెను వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు అందరూ పరామర్శించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.



ఆశావర్కర్‌ను పరామర్శిస్తున్న వైద్య సిబ్బంది

## శింగనమలలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శింగనమల, మార్చి 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా స్వర్గీ య నందమూరి తారక రామా రావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి.వెం కటేషులు, నాయిబ్రా హ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, తెలుగు యువత నాయకులు కాయల సురేష్‌యాదవ్, రాజశేఖర్ యాదవ్, శంకర్‌నారాయణ, మహేష్ యాదవ్, జడేజా, డీలర్లు మసూద్‌వలి, సత్యనారాయణ, శివ, గంగరాజు, అంకన్న, గోడగానిదొడ్డి నారాయణ, మునీంద్ర, విజయ్, నరేష్, కాయల శివశంకర్, నన్నేసాబ్, అక్బర్‌వలి తదితరులు పాల్గొన్నారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్నటిడిపి నాయకులు

# 50శాతం వడ్డీ మాఫీతో పన్ను చెల్లించేందుకు రేపే ఆఖరు

**( మొదటి పేజీ తరువాయి )** రాత్రి 8గంటల వరకు పనిచేసేలా అధికారులు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆఖరు రోజు పన్ను చెల్లించడానికి సర్వర్ మొరాయించే ప్రమాదం మెండుగా వుంది. ఎందుకంటే గతంలో ప్రభుత్వాలు అవకాశం కల్పించినపుడు ఆఖరు రోజు సర్వర్ మొరాయించడంతో పన్నులు చెలి ంచడానికి వచ్చి గంటల తరబడి వేచి వుండి ఆవేదనతో వెనక్కి వెళ్లిన సంఘటనలు కూడా వున్నాయి. కావున ఒక్క రోజు ముందే ఆదివారమే పన్నులు చెల్లించడానికి ప్రజలు ప్రయత్నం చేయడం మంచిది. ఇప్పటికే ఈ గడువు దగ్గర పడుతున్న సమయంలో దాదాపు వారం రోజుల నుంచి సర్వర్ అరగంట, గంట సేపు మొరాయిస్తున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ 50శాతం వడ్డీ మాఫీ చేస్తూ ఈ నెల 25న జిఓఎంస్ నెంబరు 46 విడదుల చేసింది. అంటే కేవలం వారం రోజులు మాత్రమే అవకాశం కల్పించింది. కనీసం మరో 15 రోజులు అయినా గడువు పొడిగిస్తే రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు మొండి బకాయిలు వసూలు అయ్యే అవకాశం మెండుగా వుంది. ప్రస్తుతం వారం రోజులు ఇచ్చిన గడువులోనే అనూహ్యంగా బకాయిదారులు ఈ అవకాశాన్ని విరివిగా సద్వినియోగం చేసుకుని రోజూ కోట్లాది రూపాయలు చెల్లించిన విషయం తెలిసిందే. కేవలం అనంతపురం నగరపాలక సంస్థలోనే ఈ జిఓ విడుదలైన 25వ తేదీ అప్‌డేట్ కానందున 26వ తేదీ నుంచి ప్రతి రోజూ దాదాపు కోటి యాభై లక్షల రూపాయల నుంచి రూ.2కోట్లు వసూలయ్యాయంటే రాష్ట్ర వ్యాప్తంగా నగర, పురపాలక సంస్థలకు ఏ మేర మొండిబకాయిలు వచ్చి వుంటాయో మనకు స్పష్టంగా అర్థమౌతుంది. ప్రభుత్వం కూడా మార్చి నెల ప్రారంభంలో ఈ వెసులుబాటు కల్పించి వుంటే నెల రోజులు గడువు వుండేది.

అయితే కేవలం వారం రోజులు మాత్రమే గడువు ఇవ్వడం, మరోవైపు ఈ గడువులో కూడా అపుడపుడు సాంకేతిక సమస్య తలెత్తి సర్వర్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల పన్నులు కట్టించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఓ వైపు ప్రజలు, మరోవైపు సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి. దీంతో కనీసం మరో 15రోజుల గడువు పొడగిస్తే ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవడానికి వెసులుబాటు వుండడంతో పాటు ప్రభుత్వానికి కూడా పెద్ద ఎత్తున్న మొండిబకాయిలు వున్న వసూలు అయ్యే అవకాశం వుంది. ఏది ఏమైనప్పటికీ ఈ రెండు రోజుల్లో పన్నులు చెల్లించేవారందరూ ఉగాది, రంజాన్ పండుగలు వున్నాయని, సెలవు వుంటుందన్న అనుమానాలు లేకుండా పన్నులు చెల్లించి ఈ వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోవచ్చు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సైతం కేవలం వారం రోజులు గడువు ఇచ్చి, ఈ గడువులో కూడా సాంకేతిక సమస్యలు తలెత్తి, కంప్యూటర్లు మొరాయించిన దుస్థితిని దృష్టిలో పెట్టుకుని మరో 15 రోజులు ప్రజల కోరిక మేరకు అవకాశం కల్పిస్తే ఇటు ప్రజలు కొంత ఊరట లభించడంతో పాటు ప్రభుత్వానికి కూడా మరింత ఆదాయం పెంచుకోవడానికి అవకాశం వుంటుందని చెప్పవచ్చు.

## టిడిపి సీనియర్ నాయకులు కొట్టాల కొండయ్యకు ఘన సన్మానం

శింగనమల, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా మండల పరిధిలోని పెరవలి గ్రామానికి చెందిన టిడిపి పార్టీ సీనియర్ కార్యకర్త కొట్టాల కొండయ్యను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృ ద్ధికోసం నిరంతరం కృషి చేశారని, పార్టీకి అంకిత భావంతో సేవలు అందించి అనేక విజయాలను అందించడంలో తోడ్పాటునందించారన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ ఈ ప్రత్యేక సన్మానం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మదమంచి స్వరూప తన పెదనాన్న కొండయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.



కొట్టాల కొండయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## ప్రజలందరికీ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు

శింగనమల, మార్చి 29 ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజలందరికీ జనసేన పార్టీ మండల కన్వీనర్ తోట ఓబులేసు, యువనాయ కులు తోట రామ్మోహన్‌లు శనివారం పత్రికా ప్రకటనలో ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నియోకవర్గ ప్రజలకు, అధికారులకు కూటమి ప్రభుత్వ నాయకు లకు జనసేన పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులకు, వీర మహిళలకు అందరికీ తెలుగు సంవత్సరాది ఉగాధి పండుగ, ముస్లిం సోదర సోదరీ మనులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, అందరి కుటుంబాల్లో శాంతి, సంతోషం, ఐశ్వర్యం కలగాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్లు వారు తెలిపారు.



జనసేన పార్టీ నాయకులు తోట ఓబులేసు, తోట రామ్మోహన్

## ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగిస్తాం.
### టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:

కీర్తిశేషులు ఎన్‌టీఆర్ ఆశయాలను కొనసాగిస్తామని రాచానపల్లి ఎంపిటిసి కృష్ణారెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు మంజునాథ్, యాదవ సంఘం అధ్యక్షులు బిల్లా నాగరాజు, టీఎన్ఎస్‌ఎఫ్ అధ్యక్షులు బుల్లెట్ రఫి,పద్మాశాలి సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు పూత్త ఎర్రి స్వామి,తెలిపారు.శనివారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌లో టిడిపి కార్యకర్తలతో కలసి టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఎన్‌టఆర్, పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చి,అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్‌టిఆర్ పార్టీని స్థా పించి నేటికి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాప్తాడు ఎమె ్మల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాయకులు,కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగిదామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట్,రాజా,వీరేష్, మహేష్,పసల ఆదినారాయణ,మహేష్,బొజ్జయ్య,రవి,గోపాల్,ఓబిలేసు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## పాములరాయిలో ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

అనంతపురం రూరల్, మార్చి29ప్రభాతవార్త:

కీర్తిశేషులు ఎన్‌టీఆర్ ఆశయా లను కొనసాగిస్తామని సోమల దొడ్డి ఎంపిటిసి లక్ష్మి విశ్వనాథ్ ,నీటీ సంఘం అధ్యక్షులు రామ్మో హన్,గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు,స్టోర్ డీలర్ శీనా,టిడిపి నాయకులు సాయినాథ్, రామకృష్ణ, సుబ్బారావు తెలిపారు.శనివారం అనంత రూరల్ మండలం సోమలదొడ్డి పంచాయితీ పాములరాయిలో టిడిపి కార్యకర్తల తో కలసి టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఎన్‌టిఆర్,పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి,అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి,కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్‌టిఆర్ పార్టీని స్థాపించి నేటికి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాయకులు,కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింద న్నారు. ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యక్తలు తదితరులు పాల్గొన్నారు.



టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

## పాపంపేటలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభా తవార్త:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు ఎన్‌టీఆర్‌ని మాజీ జెడ్పటిసి మేకల వేణు గోపాల్ తెలిపారు.శనివారం అనంత రూరల్ మండలం ఎ.నారాయణపురం పంచాయితీ పాపంపేటలో టిడిపి నాయ కులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలతో కలసి టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఎన్‌టి ఆర్,పరి టాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి ,అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి,కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్‌టిఆర్ పార్టీని స్థాపించి నేటికి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాయకులు, కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహజంచారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మహిళా నాయకురాలు,అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## యువకుడు ఆత్మహత్య

ఆత్మకూరు మార్చి 29 ప్రభాతవార్త

మండల పరధిలోని సనప గ్రామానికి చెందిన వినోద్‌కుమార్ (29) అనే యువకుడు శనివారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడ్డా డు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు తండ్రి లేక పోవడంతో కుటుంబానికి పెద్దగా దిక్కుమారి వ్యవసాయం లో పెట్టుబడి పెట్టి, పంట దిగుబడి లేక తెచ్చిన అప్పులు ఎక్కువ కావడంతో వడ్డీలు కట్టలేక మనస్థాపంకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డాని తెలిపారు.కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు.

# ప్రజాస్వామ్య రాజ్యమా.. ఆటవిక పాలనా..

**- తాడిపత్రిలో ప్రత్యేక చట్టాలు అమలు అవుతున్నాయా - ఫయాజ్‌బాషాపై దాడిచేసి అతనిపైనే కేసులు నమోదా..**

**- ఎస్పీని కలిసిన మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, జిల్లా అధ్యక్షులు అనంత, మైనార్టీ ముఖ్య నేతలు**

**- ఎస్‌పి హామీతో తాడిపత్రి పర్యటన వాయిదా**

అనంతపురం సిటీ, మార్చి 29 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజాస్వామ్య నడుస్తోందా.. ఆటవిక రాజ్యం నడుస్తోందా అని మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా ప్రశ్నించారు. తాడిపత్రిలో ఇటీవల మైనార్టీ నేత ఫయాజ్ బాషా ఇంటిపై దాడి చేయడమే కాకుండా ఫయాజ్ బాషాను తాడిపత్రిలో ఉండొద్దని ఆంక్షలు విధించడంపై ఫయాజ్ బాషాకు మద్దతుగా రాష్ట్ర మైనార్టీ ముఖ్య నేతలు శనివారం అనంతపురం నగరానికి చేరుకొన్నారు. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, ఎమ్మెల్సీ ఇషాక్, మాజీ ఎమ్మెల్యే హఫ్ఖాన్, హజ్‌కమిటీ మాజీ చైర ్మన్ గౌసుల్‌అజామ్‌లు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నివాసానికి విచ్చేశారు. అక్కడి నుంచి మైనార్టీ నేతఫయాజ్ బాషాతో కలిసి తాడిపత్రికి వెళ్లేందుకు సిద్దమయ్యారు. దీంతో పోలీసులు నేతలతో సంప్రదించి జిల్లా ఎస్పీని కలిసేందుకు అవకాశం కల్పించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, ఎమ్మెల్సీ ఇషాక్, మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, హజ్‌కమిటీ మాజీ చైర్మన్ గౌసుల్ అజామ్, తాడిపత్రి మైనార్టీ నేత ఫయాజ్ బాషాతో కలిసి జిల్లా ఎస్పీ జగదీష్‌ను కలిశారు. ఈ సందర్భంగా తాడిపత్రిలో నెలకొన్న పరిస్థితులు, ఫయాజ్‌బాషా ఇంటిపై దాడిచేసి అతనిపైనే కేసు నమోదు చేయడంతోపాటు శాంతిభద్రతల పేరుతో తాడిపత్రి నుంచి అతనిని పంపించడంపై ఎస్పీ దృష్టికి వారు తీసుకెళ్లారు. ఫయాజ్ బాషాను తామే తాడిపత్రికి తీసుకెళ్తామని, ఎస్పీ వద్ద నేతలు స్పష్టం చేయడంతో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని అలాంటి ప్రయత్నం మానుకోవాలని తామే ఫయాజ్ బాషాను భద్రత మీద తాడిపత్రికి పంపు తామని ఎస్పీ జగదీష్ హామీ ఇవ్వడంతో నేతలు తాడిపత్రికి వెళ్లే ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అనంతరం ఎస్పీ కార్యాలయ ప్రాంగణ ంలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మాట్లాడుతూ.. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి లోకేష్ రెడ్‌బుక్క్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటవిక రాజ్యం రాజ్యమేలుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలపై దాడులు అధికమయ్యాయని, రాజకీయంగా గుర్తింపు పొందిన ఆయా వర్గాలను భయబ్రాంతులకు గురి చేసేలా దాడుల సంస్కృతి పెచ్చుమీరిందని ఆయన విమర్శించారు. తాడిపత్రిలో సైతం టిడిపి నేత జెసి ప్రభాకర్‌రెడ్డి దౌర్జన్యా లు అధికమయ్యాయని విమర్శించారు. మైనార్టీ నేత ఫయాజ్ రాజకీయ ఎదుగుదల ఓర్వలేక అతని ఇంటిపై దాడి చేశారని, తిరిగి ఫయాజ్ బాషాపైనే కేసు నమోదు చేయడం దారుణవ ఎన్నారు. తాడిపత్రిలో ఫయాజ్‌బాషా ఉండకూడదని ఆంక్షలు విధజంచడం ఎంత వరకు సమంజసమన్నారు. ఫయాజ్‌బాషాకు భద్రత కల్పించడమే కాకుండా తాడపత్రిలో నివసించే వాతావరణాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్పీ హామీతో తాడిపత్రికి తాము వెళ్లడం లేదని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ఫయాజ్ బాషాకు అండగా మేముంటామని ఆయన స్పష్టం చేశారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత మాట్లాడుతూ.. గతంలో రాజ్యాంగేతర శక్తులను శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని జిల్లా బహిష్కరణ చేసేవారని తొలిసారిగా తాడిపత్రిలో రాజకీయ ప్రత్యర్థులను బహిష్కరణ చేసే పరిస్థితి తీసుకొచా ్చరని విమర్శించారు. తాడిపత్రిలో మైనార్టీ నేత ఫయాజ్ బాషా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇస్తామని ప్రకటించిన తర్వాతన జెసి వర్గీయులు ఆయన ఇంటిపై దాడిచేశారని, విమర్శించారు. తాడిపత్రిలో రాజకీయ ప్రత్యర్థులపై దాడులు అధికమయ్యాయని, 40 ఏళ్ల తన రాజకీయ జీవితంలో తొలిసారిగా ఇలాంటి రాజకీయ పరిస్థితులను చూస్తున్నానన్నారు. తాడిపత్రిలో టిడిపి దౌర్జన్యాలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ ఇషాక్ మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో ముస్లింపై కక్షసాధింపు చర్యలు అధికమయ్యా యన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తాడిపత్రిలో మైనార్టీ నేత ఫయాజ్ బాషా ఇంటిపై రాళ్లదాడి చేయడం దుర్మార్గకరమన్నారు. మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ.. గతంలో వినుకొండలో మైనార్టీ నేత రషీద్‌ను నరికి చంపారని, అలాంటి ఘటనే పునరావృతం అయ్యేలా తాడిపత్రిలో మైనార్టీ నేత ఫయాజ్ బాషా ఇంటిపై దాడి చేశారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులపైనే ఉందన్నారు. మైనార్టీ నేత ఫయాజ్ బాషా మాట్లాడుతూ.. జెసి కుటుంబం తొలినుంచి తమ కుటుంబంపై దాడులకు పాల్పడుతోందన్నారు. నాపై జెసి ప్రభాకర్‌రెడ్డి కక్ష సాధింపుతో వ్యవహరిస్తు గతంలో తన పరిశ్రమను ధ్వంసం చేయించారన్నారు. తిరిగి తన నివాసంపై రాళ్ల దాడి చేసి భయబ్రాంతులకు గురి చేయడమే కాకుండా నాపైనే కేసు నమోదు చేయించారన్నారు. తన ఇంటి నిర్మాణంలో లోపాలు ఉంటే మున్సిపల్ అధికారులు రావాలని జెసి ప్రభాకర్‌రెడ్డి వందల మంది అనుచరులతో ఏ హక్కుతో తన ఇంటిపై జెసిబిని తీసుకొస్తారని ఆయన ప్రశ్నించారు. తనకు ఏం జరిగినా జెసి ప్రభాకర్‌రెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందని, నా కుటుంబానికి జెసి ప్రభాకర్‌రెడ్డి నుంచి ప్రాణ హాని ఉందని పోలీసులు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిజ్వాన్, రాష్ట్ర కార్యదర్శిలు ఖాజా, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా



ఎస్పీని కలిసి వస్తున్న వైసిపి ముఖ్య నేతలు



అనంత నివాసంలో రాష్ట్ర మైనార్టీ ముఖ్య నేతలు

# రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులకు పండుగల్లేవ్...!

**నేడు, రేపు కూడా విధులు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ**


**పెద్ద పండుగలు కావడంతో భయటకు చెప్పుకోలేక కృంగిపోతున్న ఉద్యోగులు**

అనంతపురం న్యూటౌన్, మార్చి 29 ప్రభాతవార్త

వంద శాతం రెవెన్యూ వసూళ్లు చేయడానికి పండుగ పూట కూడా విధులు నిర్వర్తించాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది, రంజాన్ పండుగలను చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి అనంతపురం జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ఉమ్మడి జిల్లాకు రూ.71819.71 కోట్లు రెవెన్యూ వసూళ్లు చేయాలని లక్ష్యం ఇచ్చింది. ప్రస్తుతానికి 68 శాతం మాత్రమే రెవెన్యూ వసూళ్లు అయినట్లు అధికారులు ద్వారా అందిన సమాచారం. రెవెన్యూ వసూళ్లు పెంచడానికి ఈనెల మార్చి నుండి సెలవు రోజులు (రెండవ శనివారం, ఆదివారం) కూడా రిజిస్ట్రేషన్ ఉద్యోగులు విధులు నిర్వర్తించాలని ఆ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయినా కూడా రెవెన్యూ వసూళ్ల లక్ష్యానికి చేరుకోలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరో రెండు రోజుల్లో ముగియ నుంది. దీంతో ఈనెల 30 ఆదివారం-ఉగాది పండుగ, 31న రంజాన్ పండుగ ఆ రెండు రోజులు సెలవు కావడంతో రెవెన్యూ వసూళ్ల లక్ష్యం చేరుకోవడానికి ఆ రెండు సెలవు రోజులు (ఉగాది, రంజాన్ పండుగలు) కూడా డీఐజీ, జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5ః30 గంటల వరకు పనిచేయాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఈనెల 26న ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శనివారం ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మార్చి 30,31లు సెలవు కాదు. సబ్ రిజిస్ట్రారు కార్యాలయాలు యధావిధిగా పని చేస్తాయి. ఎటువంటి అదనపు రుసుములు చెల్లించకుండానే ఆ రెండు తేదీలలో రిజిస్ట్రేషన్లు చేసుకొనవచ్చు అని సబ్ రిజిస్ట్రార్లు వారి కార్యాలయాల్లో నోటీ సులు అతికించడం జరిగింది. అయితే తెలుగువారికి పెద్ద పండుగ అయిన ఉగాది రోజు, ముస్లింలకు పెద్ద పండుగ అయిన రంజాన్ పండుగ రోజుల్లో కూడా డీఐజీ, డీఆర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పని చేయాలని ప్రిన్సి పల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేయడంతో ఉద్యోగులు తమ బాధలను భయటకు చెప్పుకోలేకపోతున్నారు. అతి పెద్ద పండుగ రోజుల్లో కూడా విధులు నిర్వర్తించాలని జారీ చేసిన ఉత్తర్వులపై ప్రశ్నిస్తే ఉన్నతాధికారులు తమపై చర్యలు తీసుకుంటారనే భయంతో నోరుమెదపలేక లోలోపలే కృంగి పోతున్నారు. ఇంకా 32 శాతం రెవెన్యూ వసూళ్లు ఈ రెండు పండుగ రోజుల్లోనే ఎలా అవుతుందని, ఒకటి లేదా రెండు శాతం అయితే వసూళ్లు అయ్యే అవకాశం వుందని, 32 శాతం రెవెన్యూ వసూళ్లు రెండు రోజుల్లో సాధ్యం కాదని ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ...కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాల్సిన పండుగ రోజుల్లో కూడా డీఐజీ, డీఆర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లి ఉద్యోగులు విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేయడం ఉద్యోగులను మానసికంగా బాధపెట్టినట్లేనని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ జారీ చేసిన ఉత్తర్వులతో ఉద్యోగులు చేసేదేమి లేక పండుగలను వదిలేని కార్యాలయాలకు వెళ్లి విధులు నిర్వర్తి ంచడానికి సిద్దం అయ్యారు. రెవెన్యూ వసూళ్ల లక్ష్యం చేరుకోవడానికి తాము సాధారణ సెలవు రోజుల్లో కూడా విధులు నిర్వర్తిస్తామని...కనీసం అతి ముఖ్యమైన పండుగ రోజుల్లో కూడా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేసే ముందు ఉన్నతాధికారులు ఒకసారి ఆలోచన చేసిఉంటే బాగుం దేదని పలువురు ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనీసం భవిష్య త్తులో అయినా పండుగ రోజుల్లో విధులు నిర్వర్తించాలని నిర్ణయాలు తీసుకొనే ముందు పునరాలోచించాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు.

**పండుగ రోజుల్లో కార్యాలయాలు పని చేస్తాయి : స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ పి.విజయలక్ష్మి**

.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో 68 శాతం మాత్రమే రెవెన్యూ వసూళ్లు అయ్యింది. ఇంకా 32 శాతం వసూళ్లు చేయాల్సి వుంది. రెవెన్యూ వసూళ్ల లక్ష్యం సాధించడానికి ఈనెల నుండి సెలవు రోజుల్లో కూడా రిజిష్టర్లు చేస్తున్నాం.సెలవు రోజుల్లో రిజిస్ట్రేషన్లు చేస్తే రూ.5 వేలు అదనపు రుసుము చెల్లించాలని నిబంధన వుంది. అయితే వంద శాతం రెవెన్యూ వసూళ్లు చేయడానికి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈనెల 30, 31 తేదీల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయి. ఆ రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్లు కోసం ఎటువంటి అదనపు రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని క్రమ, విక్రయదారులు గమనించి రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని కోరుతున్నాము.




ఈనెల 30,31 తేదీల్లో డీఐజీ, డీఆర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేయాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జారీ చేసిన ఉత్తర్వులు



అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

## స్మార్ట్ మీటర్లు మా ఇంటికి వద్దు
### -సెకీ ఒప్పొందాన్ని రద్దు చేయండి-సిపిఎం

అనంతపురం మార్చి29 ప్రభాతవార్త

స్మార్ట్ మీటర్లు మా ఇంటికి వద్దు.. సెకీ ఒప్పొందాన్ని రద్దు చేయండంటూ సిపిఎం నగర కమిటి డిమాండ్ చేసింది. స్థానిక ఆర్ట్ కాలేజ్ వద్ద శనివారం ఆ కమిటి ఆధ్వర్యంలో ఆటోలకు స్టిక్కర్లు అంటించి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు భారమైన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ నినాదాలు చ ఏశారు. ఈ సందర్భంగా హాజరైన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వర్‌రావు, వి.రాంభూపాల్ ముఖ్యఅతిథులుగా హాజరై గత ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీలను వివిధ పేర్లతో అదనపు భారాలు వేస్తుందని, మా ప్రభుత్వం అధికారంలోకి వసూత విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని , స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తాని, ఎక్కడైనా స్మార్ట్ మీటర్లు బగిస్తే పగలగొట్టండని కూటమి ప్రభుత్వ సిఎం చంద్రబాబునాయుడు, కుమారుడు నారా లోకేష్‌లు ప్రజలకు పిలుపునిచ్చారన్నారు. కూటమి అధికారంలోకి వస్తానే గత ప్రభుత్వం అవలంభించిన విధానాలనే అమలు శ్రీకారం చుట్టారని, ప్రజలను మభ్యపెట్టి గద్దెనెకి ్కన కూటమి సర్కార్ మళ్లీ తగు మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, కమిటి సభ్యులు ఎస్టీర్ శీనా, ఇర్ఫాన్, జీవా, సిఐటియు నాయకులు మక్బుల్ బాషా, భాస్కర్, నాగరాజు, రామలింగారెడ్డి, మల్లికార్జున, ఆది, మారెప్ప, రవి,మధు,ఖాదర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.



ఆటోలకు స్టిక్కర్లు వేస్తున్న సిపిఎం రాష్ట్ర నాయకులు

## ఉషాకుమారి సేవలు ఎనలేనివి

**- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ - ఘనంగా ఉషాకుమారి పదవి విరమణ**



ఉషాకుమారి పదవీ విరమణలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జడ్పి ఉద్యోగులు

అనంతపురం సిటీ, మార్చి 29 ప్రభాతవార్త

జిల్లా పరిషత్‌లో ఉషాకుమారి సుదీర్ఘంగా అందించిన సేవలు మరు వలేనివని జడ్పి చైర్మన్ బోయ గిరి జమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిష త్‌లో పరిపాలన అధికారిణిగా పని చేస్తున్న ఉషాకుమారి పదవి విరమ ణ సందర్భంగా ఆత్మీయ సన్మాన సభను శనివారం నిర్వహించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో నిర్వహజంచిన కార్యక్రమానికి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ హాజ రై ఉషాకుమారిణిని సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ పంచాయితీ శాఖలో ఉషా కుమారి ఎనలేని సేవలు అందించా రన్నారు. వ్యక్తిగతంగా చాలా సౌమ్యులని, ఉద్యోగి జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పదవీ విరమణ పొందుతున్నారన్నారు. పదవి విరమణ అనంతరం వారి శేషజీవితం ఆనందంగా గడపా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్య, కార్యాలయ పరిపాలన అధికారి కార్యాలయ సిబ్బంది ఉషాకుమారిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

**CHANGE OF NAME**

I, NARENDRANATH REDDY KADIRI (old name) S/o SURYANARAYANA REDDY KADIRI residing at 1-178, Kanampalli Garladinne, Ananthapuramu A.P. 515731 Changing my name from NARENDRANATH REDDY KADIRI (old name) to NARENDRANATHA REDDY KADIRI (new name). Hence forth, I am being NARENDRANATHA REDDY KADIRI for all transactions

**CHANGE OF NAME**

I, GOUNI CHAKALA BHASKAR (old name) S/o CHAKALA RANGAIAH residing at 1-3-896, Rajaka Nagar, Tapovanam, Ananthapuramu A.P. 515004 Changing my name from GOUNI CHAKALA BHASKAR (old name) to GOWNI CHAKALA BHASKAR (new name). Hence forth, I am being GOWNI CHAKALA BHASKAR for all transactions

